# BBC LEARNING ENGLISH

# Essential English Conversation

## బట్టలు: ఇది saleలో ఉందా?

*This is not a word-for-word transcript*

**కల్యాణి**

హాలో! బావున్నారా? Essential English Conversation లకి స్వాగతం! ఇంగ్లీషులో మాట్లాడుకోవడానికి తప్పనిసరి ఐన విషయాలని మీరిక్కడ నేర్చుకుంటారు. నా పేరు కల్యాణి. Shoppingకి వెళ్లినప్పుడు ఏదన్నా వస్తువు saleలో ఉందా అని కనుక్కోడం- ఇవాళ నేర్చుకుందురు గాని.
ఇదిగో వీరిద్దరూ ... ఏం మాట్లాడుకుంటున్నారో ఒకసారి విని చూడండి.

***Shop assistant***
*Can I help you?*

***Phil***
*Yes, is this on sale?*

***Shop assistant***
*Yes, the sale price is £23.00*

***Phil***
*Great, I'll take it!*

**కల్యాణి**

కాస్త కష్టంగా ఉందా ... మరేం పర్లేదు, దాన్ని చిన్న చిన్న ముక్కలుగా చేసి చూద్దాం ఉండండి ... మొట్టమొదటా... Phil తో shop assistant ఏమని అంది, 'మీకేం కావాలండీ?' 'Can I help you?' అని అడిగింది. వినీ తిరిగి మీరూ అనండి.

*Can I help you?*

**కల్యాణి**

అప్పుడు Phil ఏమన్నాడు, 'ఇది saleలో ఉందా?' 'Is this on sale?' అని అడిగాడు. ఒకటి కన్నా ఎక్కువ వస్తువులైతే 'Is this on sale?' అని కాక, 'ఇవి saleలో ఉన్నాయా?' 'Are these on sale?' అంటాం. వినీ తిరిగి మీరూ అనండి.

*Yes, is this on sale?*


© British Broadcasting Corporation 2018

**కల్యాణి**

అప్పుడు shop assistant ఏమంది 'ఔనండీ, sale ధర …..' 'Yes, the sale price is …..' అని sale ధర ఎంతో అది కలిపి చెప్పింది. వినీ తిరిగి మీరూ అనండి.

*Yes, the sale price is £23.00.*

**కల్యాణి**

Phil కి ఆవస్తువు ఆధరకి లభించడం నచ్చింది, అందుకని 'భలే, నేను తీసుకుంటానైతే.' 'Great, I'll take it.'అన్నాడు. వినీ తిరిగి మీరూ అనండి.

*Great, I'll take it.*

**కల్యాణి**

సరే – ఇదిగో ఇక్కడ వీళ్లు దుకాణంలో మాట్లాడుకుంటున్నారు. వినీ, మీరెలా అన్నారో గుర్తు చేసుకోండి.

*Can I help you?*

*Yes, are these shoes on sale?*

*Yes, the sale price is £39.99*

*Great, I'll take them!*

*Can I help you?*

*Yes, is this belt on sale?*

*Yes, the sale price is £49.99*

*Great, I'll take it!*

**కల్యాణి**

Ok, మరోసారి చేసి చూద్దామా? ఇప్పుడు ఈ ఇంగ్లీష్ వాక్యాల్ని విని, తిరిగి అనండి.

*Can I help you?*

*Yes, is this on sale?*

*Yes, the sale price is £23.00*

*Great, I'll take it!*


© British Broadcasting Corporation 2018

**కల్యాణి**

సరే! ఈ ఇంగ్లీష్‌ని మీరెంత బాగా గుర్తు పెట్టుకున్నారో చూద్దాంఏదీ !, ఈ తెలుగు వాక్యాల్ని ఇంగ్లీష్‌లో అనండి.

నేను మీకు ఏ విధంగా సహాయపడగలను?

*Can I help you?*

ఇది అమ్మడం కొరకేనా?

*Yes, is this on sale?*

అవును. దీని ధర 23 పౌండ్లు.

*Yes, the sale price is £23.00*

అవునా, అయితే నేను దీన్ని కొంటాను !

*Great, I'll take it!*

**కల్యాణి**

Fantastic –shoppingకి వెళ్లినప్పుడు ఏదన్నా saleలో ఉందా అని ఇంగ్లీష్‌లో అడగడం నేర్చుకున్నారు కదా. మరి jacket గాని saleలో ఉందా అని shop assistantని కనుక్కోండి.

*Can I help you?*

*Yes, the sale price is £23.00*

**కల్యాణి**

Great, **ఇప్పుడు పూర్తిగా మరోసారి విని మీ జవాబు సరి చూసుకోండి.**

***Shop assistant***
*Can I help you?*

***Phil***
*Yes, is this on sale?*

***Shop assistant***
*Yes, the sale price is £23.00*

***Phil***
*Great, I'll take it!*


© British Broadcasting Corporation 2018

**కల్యాణి**

Well done, భలే చక్కగా చేశారే, ఇప్పుడు shoppingకి వెళ్లినప్పుడు ఏదన్నా వస్తువు  saleలో ఉందా అని అడగగలరు కదా.  ఇక మీ మిత్రులతో కలిసి ఇంగ్లీష్‌లో  'Is this on sale?'  అనే ప్రశ్నను అభ్యాసం చేస్తూ ఉండండి. రోజు వారీగా వాడే - Essential English ని నేర్పే మరిన్ని కార్యక్రమాల కోసం మమ్మల్ని మళ్లీ కలవండి. Bye!


© British Broadcasting Corporation 2018